స్ట్రీట్‌వెండర్ షాపుల నిర్మాణానికి అనుమతివ్వాలి

కలెక్టర్‌కు వార్డు మెంబర్ల వినతి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28: పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో స్ట్రీట్ వెండర్ దుకాణాల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కోరారు. శనివారం వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నిజాంకాలం నాటి ఆఫీసర్స్ క్లబ్ ఉండేదని, ప్రభుత్వం దాన్ని అప్పట్లో ఆర్డీవో ఆధ్వర్యంలో క్లబ్‌గా ఏర్పాటు చేసిందని, ఆఫీసర్ క్లబ్ కాలక్రమేణ శిథిలావస్థకు చేరగా కొందరు అందులో పేకాట స్థలంగా మార్చుతున్నారని సీజ్ చేశారని తెలిపారు. ప్రస్తుతం పడమర వైపున ఉన్న ఆఫీసర్ క్లబ్ అన్యాక్రాంతమవుతోందని, ఆ స్థలంలో స్ట్రీట్ వెండర్ దుకాణాలు నిర్మిస్తే ప్రయోజనంగా ఉంటుందన్నారు. అదేవిధంగా తహసీల్దార్ ఆఫీస్ పక్కనున్న స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగిస్తే చుట్టూ కూడా స్ట్రీట్ వెండర్ నిర్మిస్తే రోడ్లపై అమ్ముకునే చిరు వ్యాపారులు, మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుందన్నారు. ఆ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, చిట్యాల జనార్ధన్, గోపీ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28 : సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ఆ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళీ వీరన్న అన్నారు. శనివారం పట్టణం నుంచి అనంతాద్రి ఆలయం వరకు 5 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలన్నారు. 23 రోజులుగా నిరసన తెలుపుతున్నా తమ సమస్యలను పట్టించుకోవడంలేదని, అనంతాద్రి ఆలయం వేంకటేశ్వర స్వామి గుడి వరకు పాదయాత్ర చేసి సీఎం మనసు మార్చాలని పూజలు చేసినట్లు తెలిపారు. బాబులాల్, మున్ని, రవి, ప్రభాకర్, అనిల్, భిక్షపతి, స్వాతి పాల్గొన్నారు.

పాదయాత్రగా ఆలయానికి వెళ్తున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు

ఆశవర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28 : ఆశవర్కర్లకు వేతనం రూ.18వేలు చెల్లించాలని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. శనివారం ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సుజాతా జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఆమె మాట్లాడుతూ టార్గెట్లు పెట్టి పనిచేయించుకున్న ప్రభుత్వం, పనికి తగిన వేతనం ఇవ్వకపోవటంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఏటా ఆరోగ్యంపై పెట్టే బడ్జెట్ ప్రభుత్వం తగ్గించుకుంటూ వస్తోందని, వైద్యాన్ని కార్పొరేట్ వర్గాలకు అందేలా చేయడం సరికాదన్నారు. సునీత, సాధన, పద్మ, బాలమణి, సుజిత, చంద్రకళ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలోని మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ స్త్రీ/పురుషులు అర్జెంటుగా కావలెను. రూము, భోజనం ఫ్రీ. Q: 7-డిగ్రీ, జీ॥ 16 వేల నుంచి 18 వేలు. యూనిఫామ్/డ్రెస్‌కోడ్/ఐడి కార్డు కోసం 3600/- చెల్లించాలి. వెంటనే సంప్రదించండి. సెల్ : 9701768362.
NT-326630

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మందకొడిగా పన్ను వసూళ్లు

- డిసెంబర్ ముగుస్తున్నా సగానికి చేరని లక్ష్యం
- నిర్దేశిత లక్ష్యం రూ.1.68కోట్లు
- వసూలైంది రూ.65లక్షలే..

మరిపెడ పురపాలక సంఘ కార్యాలయం

మరిపెడ, డిసెంబర్ 27: మరిపెడ పురపాలక సంఘంలో ఆస్తి పన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మూడో త్రైమాసిక ముగింపునకు వచ్చినా నిర్దేశిత లక్ష్యంలో 50శాతం కూడా పూర్తి కాలేదు. పన్నుల వసూళ్లకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నా గృహ, వాణిజ్య సముదాయాల యజమానులు పన్ను చెల్లించడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. పురపాలక సంఘం అధికారులు పన్ను వసూళ్లపై విస్తృతంగా ప్రచారం చేస్తూ అధిక మొత్తంలో పన్ను చెల్లించాల్సిన బకాయిదారులకు నోటీసులు అందజేసినా వారి నుంచి స్పందన కరువైంది.

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం

పురపాలక సంఘం పరిధిలో 5,602 గృహాలు, 1500 వరకు వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. 15వార్డుల్లో 30వేల జనాభా నివసిస్తున్నారు. వార్డులు వారీగా పన్ను లక్ష్యాన్ని విధించి, సిబ్బందితో వసూలు చేస్తున్నారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆయా వార్డుల అధికారులతో ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తున్నారు. అధికారులు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో పన్నుల వసూళ్లలో వెనుకబడడంతో పురపాలక సంఘం అభివృద్ధి చెందడంలేదు.

సగం కూడా పూర్తి కాని వైనం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలలు పూర్తి కావస్తున్నా ఆస్తి పన్ను వసూలు 40శాతం కూడా పూర్తి కాలేదు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రూ.1కోటీ 46 లక్షల పన్నులకు రూ.95లక్షలు వసూళ్లు సాధించగా, 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ.1కోటీ 68లక్షల పన్నులకు రూ.65లక్షలు వసూళ్లు సాధించి పురపాలక సంఘ ఖజానాలో చేరాయి. ఇంకా రూ.1కోటీ 3లక్షలు వసూలు కావాల్సి ఉంది.

ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్స్‌లో జాప్యం

ఆర్థిక సంవత్సరంలో పురపాలక సంఘం పరిధి వాణిజ్య సముదాయాల ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేయడం వల్ల సుమారు రూ.20లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది. పురపాలక సంఘం లెక్కల ప్రకారం 800కు పైగా ట్రేడ్ లైసెన్స్‌లు కలిగి వాణిజ్య సముదాయలు ఉన్నాయి. అనధికారికంగా 700లపైనే ట్రేడ్ లైసెన్స్‌లు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్‌లు 340 రెన్యూవల్ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను 402 రెన్యూవల్ చేశారు. అధికారుల పనితీరుతో పురపాలక సంఘానికి రూ.లక్షల్లో ఆదాయం గండి పడిపోతోంది.

పన్నులపై ప్రత్యేకంగా దృష్టిసారించాం

పురపాలక సంఘం పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. ఇప్పటికే వార్డుల వారీగా అధికారులు, సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా నియమించి వసూలు చేస్తున్నాం. బకాయిదారులు నోటీసులకు స్పందించి సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలి.

– కే నరేష్‌రెడ్డి, కమిషనర్

రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్/ కురవి/ కొత్తగూడ/ చిన్నగూడూరు, డిసెంబర్ 28 : సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్లుగా పనిచేసిన ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్లకు ప్రభుత్వం వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షపతి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఎంపీడీవో రఘుపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విధులు నిర్వహించిన టీచర్లకు సీసీఎల్స్ మంజూరు చేసేలా ఉపాధ్యాయుల జాబితాను ఎంఈఓకు పంపాలని పేర్కొన్నారు. రామలింగారెడ్డి, శ్రీనివాస్, రఫీక్, మంగీలాల్ పాల్గొన్నారు. కాగా, సర్వే చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి, సీరోలు మండలాల అధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్, సజ్జనపు విద్యాసాగర్ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కురవి, సీరోలు ప్రధాన కార్యదర్శులు ఓదెల శివకుమార్, అక్కినపల్లి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ దైద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాగా, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల సాంబయ్య కొత్తగూడ ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందించారు. సర్వే పూర్తయి నెల రోజులు కావస్తున్నా రెమ్యూనరేషన్ ఇవ్వలేదన్నారు. టీపీటీఎఫ్ మండల ప్రధాన అధ్యక్ష, కార్యదర్శులు తీగల రమేశ్, నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు యాదగిరి, సూర్యనారాయణ, రవి పాల్గొన్నారు. చిన్నగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌నర్సయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు సురేష్, ఉస్మాన్, హారతి, సుగుణాకర్, రమేశ్, నాగేశ్వర్‌రావ్ ఉన్నారు.

కొత్తగూడ: వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కురవి: వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

మహిళా సంఘం డబ్బులు సొంతానికి వాడుకున్న వీవోఏ

కేసముద్రం, డిసెంబర్ 28: మహిళా సంఘానికి చెందిన లోన్ రికవరీ డబ్బులను కోరుకొండపల్లికి చెందిన వీవోఏ సొంతానికి వాడుకున్నట్లు ఐకేపీ సీసీ పిల్లి శ్రీను శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. స్నేహా ఎంపీఎస్ సభ్యులు కొన్ని నెలల క్రితం యూనియన్ బ్యాంక్‌లో లోన్ తీసుకున్నారు. లోన్ డబ్బులను ప్రతి నెల ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో లోన్ తీసుకున్న మహిళల నుంచి గ్రూప్ లీడర్ నెల నెల వసూలు చేసిన డబ్బులను అదే గ్రామానికి చెందిన వీవోఏ మైబూబికి ఇచ్చి బ్యాంక్‌లో జమ చేయాలని సూచించారు. డబ్బులు తీసుకున్న వీవోఏ బ్యాంక్‌లో జమ చేయకుండా సొంతానికి వినియోగించుకుంది. అనుమానం వచ్చిన గ్రూప్ సభ్యులు బ్యాంక్‌కు వెళ్లి స్టేట్‌మెంట్ తీసుకోగా లోన్ చెల్లించలేదని తేలింది. దీంతో శనివారం గ్రామ పెద్దల సమక్షంలో ఆమెను విచారించగా వ్యక్తిగత అవసరాలకు రూ.4.2లక్షలు వినియోగించుకున్నట్లు అంగీకరించింది. వాటిని బ్యాంక్‌లో జమ చేస్తానని చెప్పిట్లు పేర్కొన్నారు.

ఏజీపీగా సునీత

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28 : మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా తాటిపాముల సునీతను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గార్ల మండలం గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన ఆమె పదేళ్లుగా మానుకోట కోర్టులో లాయర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా కేసులు వాదిస్తున్నారు. సునీతను స్నేహితులు, కుటుంబ సభ్యులు, బార్ అసోసియేషన్ బాధ్యులు అభినందించారు.

ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28 : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని జేరిపోతుల వెంకన్న, కూనపురి నీలేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పట్టణంలోని నెహ్రూ సెంటర్‌లో ఆమరణ దీక్ష చేయగా, పోలీస్‌లు అరెస్ట్ చేసి సబ్‌జైలుకు పంపారని తెపారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

నెల్లికుదురు, డిసెంబర్ 28: వైద్యాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నర్సింహులగూడెం ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. నిల్వ ఉన్న మందులు, కాలాల్సిన మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ మురళీధర్

సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు

సామాజిక తనిఖీపై ప్రజావేదిక

నర్సింహులపేట, డిసెంబర్ 28: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలో చేపట్టిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీ బృందం సభ్యులు వారం రోజుల పాటు గ్రామాల్లో పనుల వివరాలు, కూలీలకు చెల్లించిన డబ్బుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజావేదికలో తనిఖీ బృందం సభ్యులు గ్రామాల వేదికగా వివరాలు వెల్లడించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.6కోట్ల, 68 లక్షల, 73వేల 855 పనులు చేసినట్లు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తప్పిదాలను గుర్తించారు. మస్టర్‌లో సంతకాలు లేకుండా బిల్లులు చేయడం, కూలీ పనులకు రాకుండానే డబ్బులు చెల్లించడం వంటివి గుర్తించారు. మొక్కలు నాటిన చోట మొక్కలు లేకున్నా బిల్లులు చెల్లించారని, గ్రామాల్లో తప్పిదాలను గుర్తించి 22 గ్రామాల్లో రూ.72లక్షల, 4 వేల 055 రికవరీకి ఆదేశించినట్లు పీడీ తెలిపారు. ఏపీడీ వీరబాబు, ఆదామ్, ఎంపీడీవో మాధవి పాల్గొన్నారు.

దుప్పట్లు, సైకిళ్ల పంపిణీ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28: పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు, సైకిళ్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ అనేక మంది పేదలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలకు 20 దుప్పట్లు, 7 సైకిళ్లు, 5 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. రమణారెడ్డి, హరికిషన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, హనుమాండ్ల వెంకటేశ్వర్లు, నాయిని రంజిత్, అశోక్‌రెడ్డి, సిద్ధార్థ, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటాలి

తొర్రూరు, డిసెంబర్ 28: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటాలని, పేద విద్యార్థుల ఉన్నతికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి ఆధ్వర్యంలో సీడ బ్ల్యూసీ వైస్‌పర్సన్, సేవ్‌గర్ల్ చైల్డ్ 320ఎఫ్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.నాగవాణి పుట్టినరోజు సందర్భంగా స్వగ్రామం మాటేడు హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. డీఈవో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో జాగ్రత్తగా చదువుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఎంఈవో బుచ్చయ్య, హెచ్ఎం ప్రభాకర్, ఏసీజీఈ శ్రీరాములు, డిస్ట్రిక్ట్ జీఎస్టీ కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ పినాకపాణి, సేవా తరుణి ప్రతినిధులు శ్రీదేవి, రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, సంజయ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

తొర్రూరు: మాటేడులో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

వంద శాతం ఫలితాల సాధనే లక్ష్యం

చిన్నగూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్థానిక ఉపాధ్యాయుల సహకారం, జయ్యారం పాఠశాలలో దాతల సహకారంతో ఆల్‌ఇన్‌వన్-స్టడీ మెటీరియల్‌ను డీఈఓ టెస్ట్ విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలన్నారు. పరీక్షల సమయం సమీపించినందున సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ఎంఈఓ రవికుమార్, ఇన్‌చార్జి హెచ్ఎంలు రెహమాన్, తేజోన్నతరెడ్డి, ఎఫ్ఏఓ బుచ్చయ్య, స్పెషల్ ఆఫీసర్ నరసింహ, ఉపాధ్యాయులు సుగుణాకర్, నాగేశ్వర్‌రావు, ఉపేందర్, సతీష్‌రెడ్డి, దాతలు మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.



చిన్నగూడూరు: మాట్లాడుతున్న డీఈఓ

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28 : పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఫ్రెష్, రెన్యూవల్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీలోగా విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాళ్లు విద్యార్థులు అప్లై చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి

నెల్లికుదురు, డిసెంబర్ 28: తెలంగాణ ప్రభుత్వం టెట్ అభ్యర్థులందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ బీఎడ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ టెట్ కేంద్రాలను దూర ప్రాంతాల్లో వేయడంతోపాటు ఉదయం 8.45గంటలకే పరీక్ష కేంద్రాల్లో ఉండాలనే నిబంధనతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతోపాటు పరీక్ష కేంద్రాల్లో 15నిమిషాలు ముందుండాలనే నిబంధన ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డీడీగా దేసీరామ్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28: జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డీడీ (డిప్యూటీ డైరెక్టర్)గా దేసీరామ్‌నాయక్ నియమితులయ్యారు. ప్రస్తుతం డీడీగా విధులు నిర్వర్తిస్తున్న సైదానాయక్ బదిలీపై హెడ్ ఆఫీస్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో ఏటీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న దేశీరామ్‌నాయక్‌కు డీడీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డీడీ దేసీరామ్‌నాయక్‌కు కార్యాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిన్నగూడూరు, డిసెంబర్ 28: మండలంలోని ఉగ్గంపల్లిలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ భర్తాపురం లాలయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమిరెల్లి, ఆయూబ్ పాషా, గంగరాజు, సత్యం ఉన్నారు ఉన్నారు.

ఓపెన్ స్టడీసెంటర్ల తనిఖీ

కురవి, డిసెంబర్ 28: మండల కేంద్రంలోని ఓపెన్ స్టడీ సెంటర్‌లైన వీరభద్రస్వామి జూనియర్ కళాశాల, సిద్ధార్థ హైస్కూల్‌ను శనివారం రాష్ట్ర ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కె.విజయ్‌కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ సదానందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా స్టడీ సెంటర్‌లలో తరగతి గదులు, పలు రిజిస్టర్‌లను పరిశీలించారు. స్టడీ సెంటర్‌లపై సంతృప్తి వ్యక్తం చేసి, తగిన సూచనలు చేశారు. సెంటర్ కో ఆర్డినేటర్‌లు ఆర్.శ్రీనివాస్, ఎ.కార్తీక్, ఉపాధ్యాయులు బి.వెంకన్న, కిషన్, మధు, వెంకన్న, ఉమారాణి, జ్యోతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కేసముద్రం, డిసెంబర్ 28: హైదరాబాద్‌లో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని తొర్యాతండాకు చెందిన వ్యక్తి మృతిచెందాడు. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుగులోత్ గణేష్(30) కుటుంబంతో సహా ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాడు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పనికి వెళ్లిన అతడు శనివారం ఉదయం తెల్లవారుజామున సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా వెనక గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య పార్వతి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆగపేటలో వైద్య శిబిరం

దంతాలపల్లి, డిసెంబర్ 28: మండలంలోని ఆగపేటలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన యాసాని రామయ్య - ఏకమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ చైతన్య ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. డాక్టర్ చైతన్య, ఎస్సై రాజును శాలువాలతో సన్మానించారు.

ఆగపేటలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ చై